# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 06 | నవంబరు, 2025 | పేజీలు :06


## బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలి:ఎమ్మెల్యే పల్లా



**ప్రజాపక్షం/జనగామ:** అర్థాంతరంగా ఆపివేసిన గానుగుప హాడ్ బ్రిడ్జి పనులను, అలాగే చీటకోడూర్ బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ రెండు బ్రిడ్జి పనులను చేపట్టాలని కోరుతూ ఆందోళన చేసిన యువకులపై స్థానిక పోలీసులు అరెస్టుచేసి జనగామ జైలుకు పంపగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. గానుగుప హాడ్, చీటకోడూర్, చౌడారం బీఆర్ఎస్ నాయకులతోపాటు జనగామ, నర్మెట, తరిగొప్పుల నాయకులు, కార్యకర్తలు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ రోడ్డుపై సుమారు ఒక గంట రాస్తారోకో చేస్తూ బైటాయించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా మస్యల పట్ల ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న నాయకులపై పోలీసులతో అక్రమ కేసులు పెట్టించి జైల్లో వేయిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని లేదంటే స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు

# కాళేశ్వర క్షేత్రానికి పోటెత్తిన భక్తులు





### శివనామస్మరణతో మారుమోగిన ఆలయ పరిసరాలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రానికి బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా క్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాలతో పాటు సరిహద్దు మహారాష్ట్ర,ఛత్తీస్ గడ్ తదితర వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి ఉదయం నుండే భారీగా తరలివచ్చిన భక్తుల తాకిడి పెరగడంతో క్షేత్రంలో భక్తజన సందడిగా మారింది.త్రివేణి సంగమ గోదావరిలో కార్తీక పుణ్య స్నానాలు ఆచరించిన భక్తజనం నదిలో కార్తీక దీపాలు వదిలారు .తీరం వద్ద ఇసుకతో సైకత లింగాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. గోదావరి పుష్కర ఘాట్ తీర ప్రాంతమంతా కార్తీక స్నానాల భక్తులతో కిక్కిరిసిపోయి ఇసుక వేస్తే రాలనంతగా భక్తజన సందోహంగా మారింది. అనంతరం భక్తులు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, శుభానంద అమ్మ వారికి కుంకుమార్చన పూజలు ఆచరించారు. ఆలయ పరిసరాలు భక్తుల శివనామస్మరణతో మారుమోగగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.స్వామి వారి సర్వదర్శనం క్యూలైన్లు భక్తులతో నిండిపోయి బారులు తీరాయి. స్వామి వారి దర్శనానికి క్యూలైన్లలో భక్తులు గంటల కొద్ది నిరీక్షణకు గురి చెందారు. ఆలయంలో భారీ ఎత్తున స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఆచరించారు. ఆలయ ప్రాంగణం భక్తుల దర్శనాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆలయ ప్రాంగణంలోని ఉసిరి, తులసి చెట్లకింద భక్తులు లక్ష వత్తులు,365 వత్తులతో కార్తీక దీపాలు వెలిగించి, ఆలయ అర్చకులకు దీపదానాలు సమర్పించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉపవాసాల దృష్ట్యా భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణంలో దేవస్థానం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆలయంలో భక్తులు నిర్వహించిన వివిధ ప్రత్యేక పూజలు, లడ్డూ ప్రసాదాలపై ఆలయానికి రూ.9.45 లక్షల ఆదాయం సమకూరింది.భక్తుల రద్దీ దృష్ట్యా కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



# కొల్లూరు డబుల్ బెడ్రూమ్ బస్తీ దవాఖానకు 4 అంబులెన్సులు





**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హామి మేరకు కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ బస్తీ దవాఖానకు 4 అంబులెన్సుల ఏర్పా టు చేసినట్లు కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ కాలనీలో బస్తీ దవాఖాన వద్ద అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేయడం కోసం నాలుగు అంబులెన్సులను , అంబులెన్స్‌టెక్నిషియన్‌లతో కలిపి అందుబాటులో ఉంచినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ నాగ నిర్మల తెలిపారు. ఇటీవల కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ కలనీలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇచ్చిన హామీ మేరకు ఈ అంబులెన్సులు ఏర్పాటు చేసినట్లు డి ఎం అండ్ హెచ్‌ఓ వివరించారు. ఈ నాలుగు అంబులెన్సుల్లో రెండు పటాన్ చెరువు ఏరియా ఆసుపత్రి ను ండి పంపించగా ఒకటి 108 అంబులెన్స్ కాగా మరొకంటి మెదక్ ఎంపి రఘు నందన్ విరాళంగా అందించనినదని తెలిపారు. అంబులెన్సుల మానిటరింగ్ బాధ్యతలను బస్తీ దవాఖాన వైద్య అధికారి డాక్టర్ అర్చనా రెడ్డికి అప్పగించినట్లు పేర్కొన్నారు. అత్యవసర వైద్యసేవలు అవసరమైన సందర్భాల్లో బస్తీ దవాఖాన నుండి సమీప ప్రాంతాల ప్రజలకు సమయానుకూల చికిత్స అందించేందుకు ఈ అంబులెన్సులు కీలకంగా సహాయపడతాయని తెలిపారు.

**కొల్లూరు 2బిహెచ్‌కె కాలనీలో 10 చౌక ధరల దుకాణాల ప్రారంభం**

కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో 4 అంబులెన్స్ ల ఏర్పాటుతో పాటు 10 చౌక ధరల దుకాణాలను మ ంగళవారం ఆర్‌డిఓ రాజేందర్ డిసి ఎన్‌ఎస్‌ఏ లక్ష్మి భవాని, డిఎం సివిల్ సప్లైస్ అంబాదాస్ రాజేశ్వర్లతో క లిసి ప్రారంభించారు. డబుల్ బెడ్ రూము కాలనీ పేస్ 1 లో రెండు చౌక్ ధరల దుకాణాలు పిస్ 2 లో ఎనమి ది దుకాణాలు ప్రారంబించినట్లు అధికారులు తెలిపా రు. ఎస్‌ఎం సిఎష్‌సీ డీసీఎస్ ,డాసిఎస్‌ఓ తహసీల్దార్ ఆర్‌సిఫియూ ,డీసీ ఎస్‌ఎఫ్ ఎస్‌ని , డిటీసిఎస్ తేజస్వీని హెడ్ ఆఫీస్ ఐటీ బృందం పాల్గొన్నారు.



# సుగుణ కంపెనీపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల ఆందోళన

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని పోతులబొగుడ గ్రామ శివారు గల సుగుణ పౌల్ట్రీ ఫార్మ్ హౌసెస్ కంపెనీపై అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం కొంతాన్‌పల్లి, పోతులబొగుడ గ్రామస్థులు కంపెనీ ముందు ఆందోళన చేపట్టారు. పోతులబొగుడ శివారులోని సుగుణ కంపెనీలోని కోడి ఎరువు, ఇతర కలుషిత పదార్థాలను కొంతాన్ పల్లి గ్రామ శివారులో పారబోయడం వల్ల అదంతా కొంతాన్ పల్లి గ్రామ చెరువులోకి వచ్చి చెరువు నీరంతా కలుషితం అవుతుందని గ్రామస్థులు ఆందోళన నిర్వహించారు. చెరువులో కలుషిత నీరు తాగి పశువులు గంగపుత్రులకు జీవనాధారమైన చేపలు చనిపోతున్నాయని, మహిళలు బట్టలు ఉతకడానికి కూడా వెళ్లి అనారోద్యం భారిన పడుతున్నారని గ్రామస్థులు మండిపడ్డారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే చెరువులో స్నానం చేయకుండా ట్యాంకర్లు పెట్టుకునే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ నుంచి వెదజల్లే దుర్వాసనతో పోతులబొగుడ గ్రామం నుంచి కొంతాన్‌పల్లి పాఠశాలకు విద్యార్థులు చదువుకోవడానికి వెళ్లలేకపోతున్నారని మండిపడ్డారు. కంపెనీ చుట్టూ పక్కల పొలాలలో ఏదైనా పంట వేస్తే చీడపీడలతో పంట పండడం లేదన్నారు. కాలుష్యకర వ్యర్థాలు, కోడి ఎరువును పారబోస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న సుగుణ ఫార్మ్‌హౌసెస్ కంపెనీపై చర్యలు చేపట్టాలని గతంలో ఎన్నోసార్లు ఉన్నతాధికారులకు ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు చేపట్టలేదని, సుగుణ కంపెనీకి బడా నాయకుల అండదండలు ఉన్నాయని అందుకే సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పోతులబొగుడ సుగుణ కంపెనీపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# జాకారం గురుకులంలో జోనల్ లెవెల్ క్రీడల పోటీలు

ప్రారంభోత్సవానికి హాజరుకానున్న మంత్రులు

క్రీడాకారులకు సకల వసతుల ఏర్పాట్లు

ములుగు డిసిఒ డాక్టర్ వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/ములుగు:**ములుగు జిల్లాలోని జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 11వ జోనల్ లెవెల్ మీట్ క్రీడలు నేడు ప్రారంభం కానున్నట్లు ములుగు డిసిఒ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం జాకారం గురుకులంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఐఏఎస్ 2025...26 సంవత్సరానికి గాను ఆదేశాలు జారీ చేయగా, కాళేశ్వరం జోన్ నుండి జిల్లాల నుండి మొత్తం 11 విద్యాసంస్థలు తరుపున 85 మంది చొప్పున అండర్ 14 అండర్ 17 అండర్ 19 మొత్తం దాదాపుగా 935 మంది విద్యార్థులు వరుసగా మూడు రోజులు ఆడనున్నారన్నారు. సెక్రటరీ ఆదేశాల ప్రకారం అన్ని ఏర్పాట్లు, వసతులు కల్పించడం జరిగిందన్నారు. అన్ని రకాల క్రీడలకు కావాల్సిన స్థలం కేటాయించడం జరిగిందని, నేటి క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా మంత్రి ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సాంఘిక సంక్షేమ గురుకుల మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఐఏఎస్, ఎస్‌పి డాక్టర్ శబరీష్ ఐపిఎస్, జిల్లా అధికారులను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ప్రతి రోజు విద్యార్థులకు నాణ్యమైన ప్రత్యేకమైన భోజనం అందించడం జరుగుతుందని, అదేవిధంగా మంచి వసతులు కల్పించబడతాయన్నారు. మూడు రోజుల పాటు మెడికల్ క్యాంప్ కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. జాకారం గురుకులం పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి జిల్లా డిసిఒ గోల్కొండ బిక్షపతి, క్రీడల ఇన్‌చార్జి పిడి వెంకట రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి, అధ్యాపక బృందం ఆర్ వెంకటేశ్వర్లు, సురేష్ బాబు, ప్రభాకర్, శ్రీను, సుధాకర్, ఉపాధ్యాయులు పిటి చంద్రమౌళి, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.




# కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్




**ప్రజాపక్షం/ నర్సంపేట :** కనీస వేతనం చట్టం ప్రకారం రూ. 26 వేలు అమలు చేయాలని సిఐటియూ వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ అన్నారు. సిఐటియు పట్టణ మహాసభ జిల్లా కమిటీ సభ్యులు కందికొండ రాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ హాజరై ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. కార్మికుల పని 8 గంటల నుంచి 10 గంటలకు ప్రభుత్వం పెంచిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మారుస్తుందని విమర్శించారు. కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, అనంతరం పట్టణ సమన్వయ కమిటీ ఎన్నుకోవడం జరిగింది, కమిటీ కన్వీనర్ గా కందికొండ రాజు, కమిటీ సభ్యులుగా బుర్రీ ఆంజనేయులు, ఇప్ప సతీశ్, పస్తం ఎల్లయ్య, వేములపల్లి సుధాకర్, తెలకపల్లి లక్ష్మి నారాయణ పాలకుర్తి మధు, బొచ్చు రంజిత్, ఈసంపెల్లి యాకయ్య, ఇటిపాముల వెంకన్నలను ఎన్నుకున్నారు.

# పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు..

వరుస దొంగతనాలతో

బెంబేలెత్తుతున్న ప్రజలు

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపురం మండల కేంద్రంలో గత నెల రోజులుగా జరుగుతున్న వరుస దొంగతనాలతో ఖానాపురం గ్రామ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. తెలిసిన వారి పనే అన్నట్లుగా రోజుకో కొత్త కోణంలో దొంగలు దొంగతనాలు చేస్తూ కొన్ని చోట్ల సిసి కెమెరాలకు సైతం చిక్కకుండా దొంగతనాలకు పాల్పడుతున్నారు. గ్రామంలో ఎలాంటి అనుమానం రాకుండా ఉదయం గ్రామంలో తిరుగుతూ చోరీకి స్కెచ్ వేసి మరి పక్కాగా దొంగలు వారి ప్లాన్ అమలు చేస్తూ మా రూటే సపరేటు అంటూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. గ్రామాల్లో సీసి కెమెరాలు పనిచేయకపోవడంతో వారు ఇదే అదునుగా భావించి రోజుకోక ఏరియాలో దొంగతనాలు చేస్తూ అందినకాడికి దోచుకోవడంతో గ్రామస్తులు బెంబేలెత్తిపోతున్నారు. ఖానాపురం మండల శివారు పెద్దమ్మ గడ్డ గ్రామంలో గుగులోతు నరసింహకు చెందిన లక్ష రూపాయల విలువ గల ఆరు గొర్రె పొట్టేలును దొంగలు ఎత్తుకెళ్ళినట్లు దీనిపై బాధితుడు కేసు సైతం పెట్టినట్లు తెలిపాడు. కేసు విచారణలో ఉండగానే మరల తనకు సంబంధించిన రూ.20వేల విలువ గల గొర్రెను ఎత్తుకెళ్ళినట్లు దీనిపై బాధితుడు సైతం కేసు పెట్టినట్లు తెలిపాడు. కేసు విచారణలో ఉండగానే మరల తనకు సంబంధించిన గొర్రెను దొంగలు దర్జాగా ఎత్తుకెళ్ళినట్లు సిసి కెమెరాల్లో సైతం రికార్డు అయ్యింది. అదే గ్రామంలో కోళ్లను సైతం ఎత్తుకెళ్ళినట్లు బాధితులు తెలిపారు. దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల కవ్వింపు చర్యలకు ఎలాంటి ప్రతిస్పందన లేకపోవడంతో వారు తమ రూట్‌ను మార్చి తాజాగా ఖానాపురం మండల కేంద్రానికి చెందిన మడల బిక్షపతి కుమారుడికి చెందిన పల్సర్ బైక్ సైతం ఎత్తుకెళ్ళినట్లు దీనిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు. ఇప్పటికైన పోలీసులు దొంగలను పట్టుకుంటేనే తాము కంటి నిండా నిద్రపోగలుగతామని మండల ప్రజలు వాపోతున్నారు.

# పోరాట యోధుడు నల్ల నర్సింహులు స్ఫూర్తితో సామాజిక తెలంగాణ కోసం పోరాడాలి

బిసిహక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**ప్రజాపక్షం/ వరంగల్ :** నిరంకుశ రాచరిక పాలన, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం వీరోచితంగా పోరాడిన నల్ల నర్సింహులు చరిత్ర సువర్ణాక్షరాలతో లిఖించ తగినదని బిసిహక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. వరంగల్ కొత్తవాడ అమరవీరుల స్థూపం వద్ద నల్ల నర్సింహులు 32వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ జనగామ తాలూకా కడివెండిలో నిరుపేద చేనేత కుటుంబంలో పుట్టిన నర్సింహులు విసునూరు రామచంద్రారెడ్డి దొరల దౌర్జన్యాలు సహించలేక కూలినాలీల కూడదీసివారిని సంఘటితం చేసి సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి దొరల గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచాడన్నారు. అనేక సార్లు అరెస్టు అయి చిత్రహింసల పాలైన ఉరిశిక్ష విధించిన, మొక్కవోని ధైర్యంతో పోరాడి తెలంగాణ టైగర్‌గా ప్రపంచ ప్రసిద్ధిగాంచాడన్నారు. ధైర్య సాహసాలతో ఆయన చేసిన పోరాటం భావితరాలకు స్ఫూర్తిగా ఉంటుందని, ఆ స్ఫూర్తితో బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల ప్రజలు రాజ్యాధికారంలో విద్యా ఉద్యోగ రంగాన్నింటిలో మేమెంతో మాకంతా నినాదంతో న్యాయమైన వాటా కోసం పోరాడడమే వారికి నిజమైన నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దామెర సర్వేశం, పిట్ట రాములు, ఆడేపు రవి, రాజేశం, శ్రీనివాస్, రమేష్, మండల శంకర్, దానం రాజయ్య, కూచన రవి, తాటిపాముల నర్సయ్య, గోనె బిక్షపతి, సామల బిక్షపతి, బస్వరాజు మల్లేశం, కలకోట యోగానందం, గుల్లేపల్లి రవీందర్, బుదారపు సదానందం, సందెల దామోదర్, పెండెం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



**ప్రజాపక్షం/ఖానాపూర్:**మండల కేంద్రానికి బోడ హట్య, మంగళవారిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కొచ్చర్ల రమేష్ భార్య లక్ష్మిలు మరణించగా వారి కుటుంబాలను మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు బుధవారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్, మాజీ జడ్పిటిసి, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాల పరిశీలన



**ప్రజాపక్షం/నెక్కొండ:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితాను సరిదిద్దడంలో రెవెన్యూ శాఖ సిబ్బంది నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా ప్రతీ గ్రామంలో, వార్డులో కుటుంబ సభ్యులందరినీ ఒకే చోటు చేర్చి పేర్లను సమగ్రంగా నమోదు చేస్తున్నట్లు తహసీల్దారు వేముల రాజ్‌కుమార్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ సవరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

# ప్రాణాలర్పించిన వీరులను మరువొద్దు




**ప్రజాపక్షం/నర్సంపేట :** భారతదేశంలో ప్రజలపై సాగుతున్న దోపిడి పీడనలేని పేదల రాజ్యం కోసం ప్రాణాలకు ఇచ్చిన వీరులను మరువద్దని సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కొనసాగుతున్న దోపిడి, పీడన అణిచివేతలకు వ్యతిరేకంగా ఎంతో విలువైన ప్రాణాలు అర్పించిన వీరులను వారి త్యాగాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. నూతన ప్రజాస్వామ్య విప్లవ లక్ష్యంగా భారతదేశంలో వేలాది మంది తమ రక్త తర్పణలు చేసి ప్రజలకు విజయాలు సాధించి పెట్టారని కొనియాడారు. విప్లవం కావాలని పేదల రాజ్యము ఏర్పడాలని నిరుద్యోగం పేదరికం ఆకలి చావును వలసలు వివక్షత లేని నూతన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఇటీవల చూసిన భారీ వర్షాలతో పెద్ద ఎత్తున దెబ్బతిన్న రైతన్న ఆదుకోవడానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జాతీయ విపత్తు కింద పంట దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు చిర్ర సూరి, డివిజన్ కార్యదర్శి అడ్డురి రాజు, నాయకులు కత్తుల కొమురయ్య, బి. కట్టయ్య, గట్టికొప్పుల రవి, జి సుధాకర్, ఆలోచన,ఘనపతి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతకు రోహిత్ ఆదర్శం

**ప్రజాపక్షం/నెక్కొండ:** మండల కేంద్రానికి చెందిన భూపతి రోహిత్ సీఏ(ఛార్టర్ అకౌంటెన్సీ) పరీక్షలో ఉత్తీర్ణత సాధించి మండల ప్రజలకు గర్వకారణంగా నిలిచాడు. సాధారణ కుటుంబానికి చెందిన రోహిత్ తండ్రి భూపతి వీరన్న ఎల్ఐసి ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. కష్టాన్ని నమ్ముకున్న రోహిత్ పట్టుదలతో కఠినమైన సీఏ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. కాగా ఆర్యవైశ్య సంఘం నాయకులు, గ్రామస్థులు రోహిత్‌ను అభినందించారు. ఈ విజయంతో రోహిత్ నేటి యువతకు స్ఫూర్తి దాయక ఉదాహరణగా నిలిచాడు. కష్టపడి చవితే ఎంతటి లక్ష్యమైనా సాధించవచ్చని రోహిత్ నిరూపించాడు.

## అడవి పందుల దాడిలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/ములుగు:**అటవీ పందుల దాడిలో రైతు మృతిచెందిన సంఘటన ములుగు మండలం దేవగిరిపట్నంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే దేవగిరిపట్నం గ్రామానికి చెందిన కుందూరు వెంకటేశ్వర రెడ్డి(65) అనే రైతు ఉదయం తన పంట పొలం వద్దకు వెళ్ళి వరి పొలాన్ని పరిశీలిస్తుండగా అడవి పందులు దాడి చేశాయని, ఈ దాడిలో రైతు తీవ్ర గాయాలపాలై పరిగెడుతూ ప్రమాదవ శాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## హరీష్‌రావుకు శ్రీనివాస్‌రెడ్డి పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు తండ్రి తన్నీరు సత్యనారా యణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం ఆయన చిత్రపటానికి మండలం లోని మైలారం గ్రామానికి చెందిన ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు హన్మంతరావు, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**వరంగల్ నగరంలో ని 28వ డివిజన్ ప్రాంతంలోని సంతోష్ మాత కాలనీ, సంతోష్ మాత కాలనీ 2లో వరద ముం పు బాధితులకు 450 కుటుంబాలకు 16 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వరంగల్ మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 28వ డివిజన్ కార్పొరే టర్ గందే కల్పన నవీన్ మాట్లాడుతూ డివిజ న్‌లో ఉన్నటువంటి ప్రధాన సమస్యల గురించి కమిషనర్‌తో చర్చించగా కమిషనర్ సానుకూ లంగా స్పందించి ఉన్నటువంటి సమస్యలు పరి ష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి రాజేష్, శంకర్ సింగ్, చకిలం సతీష్, బగల్ కళ్యాణ్, నరిసంహారెడ్డి, కనకాచారి, బోయిని రవి, పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయంలో పోటెత్తిన భక్తులు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని పాలంపేట గ్రామ సమీపంలో గల రామప్ప దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ అర్చకులు రామలింగేశ్వర స్వామిని ప్రత్యేకంగా తీర్చిది ద్దారు.దీంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. భక్తులకు అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు స్వామివారికి అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అక్కడికి వచ్చిన భక్తులు రామప్ప చరిత్ర గురించి టూరిజం గైడ్లు గోరంట్ల విజయకుమార్ ,తాడబోయిన వెంక టేష్ లు వివరించారు.

# బుగులోని జాతరలో ఎమ్మెల్యేతో సెల్ఫీ

### భక్తులతో కిటకిట లాడిన బుగులోని జాతర
### జాతరలో ప్రభా బండ్ల ప్రత్యేక ఆకర్షణ

**ప్రజాపక్షం/రేగొండ :**రేగొండ మండలం తిరుమల గిరి శివారులో నీ శ్రీబుగులోని వెంకటేశ్వర స్వామి జాతర బుధవారం భక్తుల తో కిట కిట లాడింది. కార్తీక మాసం, అందులో ప్రభుత్వ సెలవు దినం కావడం భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. దింతో జాతర ప్రాంగణంలో ఒకేసారి గా అలజడి మొదలయింది. అదే విదంగా నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు అదే సమయానికి రావడం తో భక్త జనాల ఆయన తో సెల్ఫీ లు దిగారు. దర్శనం అనం తరం ఆయన మాట్లాడుతూ, ఈ సవత్సరం స్వామి జాతర ఏర్పాట్ల కోసం అధిక నిధులు వెచ్చించి భక్తు లకు ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. కొత్తగా భక్తుల స్నానాల కోసం గుండం ఏర్పాట్లు, స్వామి వారి దర్శనం కోసం వెళ్లే మార్గ మెట్లు వేడెల్పు, స్వామి వారి కళ్యాణం కోసం మంటపం ఏర్పాటు ఇంకా అనేక సదు పాయాలు చేసినట్లు ఆయన తెలిపారు.

**జాతర లో ప్రత్యేక ఆకర్షణ గా ప్రభ బండ్లు**

జాతర లో ప్రభా బండ్లు ప్రత్యేక ఆకర్షణ నిలిచాయి రేగొండ ఉమ్మడి మండలో నీ భక్తులు తమ మొక్కులు చెల్లించు కునేందు కు గాను తరలి రావడం విశేషం జాతర లో భక్తుల సౌకర్యార్థం మెడికల్ క్యాంపు, మీరల్ వాటర్, మరుగుదొడ్లు ఏర్పాట్లు చేయడం జరిగింది.

## ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూంలు అందించాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రం లోని గోపాలగిరి రోడ్డులో నిర్మాణం పూర్త యిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన నిరుపేదలకు అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బందు సాయిలు అన్నారు. ఆరు నెలలుగా డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నా అధికారులు, ఎమ్మెల్యే స్పందించకపోవడం సరికాదన్నారు. మహిళలు ఇండ్ల పంపిణీ కోసం నిరస నలు చేపడుతున్నా ఎమ్మెల్యే వారి వద్దకు వచ్చి హామీని చ్చిన దాఖలాలు లేవని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, అధికారులు స్పందించి ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.యాకూబ్, మండల కమిటీ సభ్యులు దర్గయ్య, కొమ్మనబోయిన యాకయ్య, ఎస్ఎ ఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అమీర్, డబుల్ బెడ్రూం ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు శోభ, ధర్మయ్య, వరలక్ష్మి, అరుణ, షమీనా, అమీనా, శ్రీలత, నాగమణి, సాయిలు, మంజుల, నరేశ్, హరి, సభ్యులు శ్రీను, యాకమ్మ, ఐలమ్మ, మంజుల, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మండలం లోని గురిజాల గ్రామానికి చెందిన ఆముదాల భాగ్యలక్ష్మి లక్ష్మీ నారా యణ దంపతుల కూతురు ప్రహర్ష కు ఎంబిబిఎస్‌లో సీటు సాధించారు. బుధ వారం బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్వర్యంలో ఘనంగా శాలువా, పూలబొకేతో సన్మానిం చారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం మాట్లాడుతూ మంచిగా చదివి గొప్ప డాక్టర్ అయి పేదలకు వైద్య సేవలు చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు గద్దం కొమురయ్య, బండారి శ్రీలతరమేష్, న్యాయవాది. పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జీ మోటూరి రవి, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్నరాజమల్లు, మండల పార్టీ ఉపాధ్య క్షుడు అల్లి రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, గౌడ సంఘం గౌరవాధ్యక్షుడు మంచిక దేవేందర్, మాజీ వార్డు సభ్యులు కొక్కు రామ్‌రాజు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ కొమ్మ రవి, మాజీ గ్రామ పార్టీఅ ధ్యక్షుడు దూదెల ప్రకాశ్, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు మోటూరి రవీంద్రచారి, యూత్ మండల సహాయ కార్య దర్శి బూస శ్రీశైలం, సీనియర్ నాయకులు పర్స కోటి లింగం, మర్ద నవీన్, సామల సతీష్, యశోద, నర్సింగం, బండారి మధుకర్, కూనమల్ల కిరణ్ తదిత రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** విద్యార్థులు శాస్త్రీయ దృక్ప థాన్ని అలవర్చుకోవాలని తొర్రూరు మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య అన్నారు. జన విజ్ఞాన వేదిక మండల కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి రమేశ్‌గౌడ్ అధ్యక్షతన జన విజ్ఞాన వేదిక మండల శాఖ గౌరవ జిల్లా ఉపాధ్యక్షులు రాయిపెల్లి యాకయ్య సమన్వయంతో చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడ పత్రికను బుధవారం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు జెల్ల లక్ష్మి నారాయణ, తండ ప్రభాకర్, కొలు పుల వీరన్నలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా బుచ్చయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తరగతి స్థాయి నుంచే సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాల న్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించ డానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏడాది చెకు ముకి పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. 8వ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు చెకుముకి పరీక్ష నిర్వహిం చడం జరుగుతుందన్నారు. తొర్రూరు మండల అధ్య క్షులు తాళ్లపల్లి రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ సైన్స్ విద్యా ర్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక విశేషంగా కృషి చేస్తుందన్నారు. చెకుముకి పరీక్ష పాఠశాల స్థాయిలో ఈ నెల 7న, మండల స్థాయిలో ఈ నెల 21న, జిల్లా స్థాయిలో ఈ నెల 28న, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12,13,14 తేదీల్లో నిర్వహిం చడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేవీవీ ప్రధాన కార్యదర్శి కోటగిరి కుమార్, కోశాధికారి ఎద్దు వెంకన్న, చెకుముకి కన్వీనర్ పులి ముత్తిలింగం, బాధ్యులు చంద్రమౌళి, పూర్ణచందర్, శ్రీధర్‌రెడ్డి, రమేష్, ఉపేందర్‌రెడ్డి, అనంతరెడ్డి, వెంకన్న, విజయ్, సుమన్, పందరి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలు కొనసాగిద్దాం




**ప్రజాపక్షం/ఖానాపూర్:**అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దామ నిన సిపిఐ(ఎంఎల్) న్యూ డెమొక్రసీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి షేర్ మధు పిలుపునిచ్చారు. మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో అమరుడు కామ్రేడ్ మురళి స్మారక స్థూపం వద్ద సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి షేర్ మధు జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నర్సంపేట డివిజన్ నాయకుడు దందుగుల సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో షేర్ మధు మాట్లాడుతూ భారత విప్లవోద్యమ చరిత్రలో అనేక మంది కమ్యూ నిస్టు విప్లవకారులు విప్లవోద్యమ నిర్మాణం కోసం ప్రజల కోసం తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని అన్నారు. కమ్యూనిస్టు విప్లవకారులైన అగ్రశ్రేణి నాయకులు, కార్య కర్తలు అమరులయ్యారన్నారు. నర్సంపేట ప్రాంతంలో కామ్రేడ్స్ పొలుదుగు కృష్ణ, బేబక్క లాంటి ఎందరో కామ్రేడ్స్ తమ ఆత్మ బలి దానాల ద్వారా ఎర్రజెండాను ఇంకా ఎరుపెక్కించారన్నారు. మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనా విధానాన్ని మార్గదర్శ కంగా తీసుకొని నర్సల్బరి, శ్రీకాకుళ రైతాంగ పోరాటాలు ముందుకు వచ్చాయని గుర్తు చేశారు. ఈ పోరాటాల ప్రభావంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో గోదావరి లోయ విప్లవోద్యమానికి పునా దులు వేశారని తెలిపారు. ఈ విప్లవోద్యమ స్ఫూర్తితో అనేక మంది ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజల తరుపున నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేశారని అన్నారు. ప్రభుత్వం ఉద్యమాలను ఉక్కుపాదంతో అణిచివేయాలని అనేక కుట్రలు పన్ని ఎంతో మంది విప్లవకారులను నిర్దాక్షిణ్యంగా క్రూరంగా కాల్చి చంపిందని విమర్శించారు. విప్లవకారుల నాయక త్వంలో పది లక్షల ఎకరాలకు పైగా పోడు భూములను ప్రజలకు సాధించి పెట్టిన చరిత్ర కమ్యూనిస్టు విప్లవ కార్యులకు ఉందన్నారు. అమరవీరులను స్మరించుకుంటు సంస్మరణ సభలు జరుపుకోవడం అంటే వారి త్యాగాలను, ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళడం, అమరవీరులను స్మరించుకుంటు ప్రతిఘటన ఉద్యమాలను నిర్మించి నప్పుడు మాత్రమే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవు తామని అన్నారు. గ్రామ గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు జరపాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ నాయకులు నారగోని శ్రీను, గట్ల సతీష్, గుండగాని హేమంత్, చిర్ర క్రాంతి కుమార్, అయిలయ్య, పాల్గొన్నారు.

## మెట్టుగుట్ట దేవస్థానంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ మెట్టు గుట్ట దేవస్థానంలో అక్టోబర్ 22 తేదీన నుండి నవంబర్ 20వ తేదీ వరకు నిర్వహించబడు కార్తీక మాసోత్సవాలలో భాగంగా బుధ వారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం స్వామి వారికి ఫల పంచామృతాలతో మహన్యాస రుద్రాభిషేకం, తదుపరి హారతి అనం తరం భక్తులకు దర్శనం కల్పించగా, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, స్వామివారిని దర్శించి అభిషేకం చేశారు. సాయంత్రం ప్రదోషకాలంలో ఆకాశ దీపోత్సవం, ఫలపంచామృతాలతో, సుగంధ ద్రవ్యాలచే మహారుద్రాభిషేకం, ధాత్రి నారాయణ పూజ, జ్వాల తోరణం, స్వామి వారికి లక్ష పుష్పార్చన, నీరాజన మంత్ర పుష్పం, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు, పవ ళింపు సేవ తదితర కార్యక్రమాలు, రామాలయంలో లక్ష తులసి అర్చనలు, సాలగ్రామ పూజలు నిర్వహించబడింది. తదుపరి కమిష నర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు మహిళా భక్తు లకు వాయినాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాలు ఆలయ కార్యనిర్వహణాధికారులు ఆర్ సునీత, ఎస్ సత్యనారాయణ ఆధ్వ ర్యంలో అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణు వర్ధనా చార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మలచే నిర్వహించగా ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నవంబర్ 8వ తేదీన శనివారం సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీ విజయగ ణపతి స్వామి వారికి ప్రదోషకాలంలో ఫల పంచామృతాలతో అభి షేకం నిర్వహించి అనంతరం నీరాజనం, మంత్రపుష్పం కార్యక్ర మాలు నిర్వహించారు.

# సిద్దిపేట వెంకటేశ్వరాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

## పెద్దఎత్తున హాజరైన భక్తులు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** కార్తిక పౌర్ణమి పురస్కరించు కొని సిద్దిపేట వెంకటేశ్వరాలయంలో బుధవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా వెంకటేశ్వరాలయంలో పద్మావతి సహిత వెంకటేశ్వరస్వామి మూలవిరాట్ లను ప్రత్యేకంగా అలంకరించారు. ఆనంతరం శ్రీని వాస ధ్యాన మందిరంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వెంకటచారి, ఆలయ అర్చకులు శేషాచార్యులు, చిలక మర్రి నర్సింహాచార్యులు, కలకుంట్ల కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో రమసహిత సత్యనారాయణ మూల విగ్ర హాలను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో ధ్యానమందిరంలో సామూహిత సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. వందలాది దంపతులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఆలయ కార్యానిర్వహణాధికారి



మారుతి, సిబ్బంది చందు, రమేష్ అమర్, రాజు,బిక్ష పతి. శ్రీనివాస్, ఆలయ రెన్యూవేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఆనంతరం భక్తులకు ఆలయ కమిటీ పక్షాన అన్నదానం చేశారు.

### శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, తులసి కల్యాణం



కార్తిక పౌర్ణమి సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని కోటిలింగేశ్వరాలయం. భోగేశ్వరాలయం, శరభేశ్వ రాలయం, యోగలింగేశ్వరాలయం, అన్నపూర్ణ విశ్వే శ్వరలయంలో పార్వతి సహిత పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. కార్తిక మాసం పురస్కరించు కొని ఆలయంలో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వ హించారు. ఆలయంలో తులసి కల్యాణాలు ఘనంగా నిర్వహించారు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ జాతీయ విపత్తుగా ప్రకలించాలి

## సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్



**ప్రజాపక్షం/బెజ్జంకి:** రాష్ట్ర వ్యా ప్తంగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు రైతాంగానికి తీవ్రంగా నష్టం జరిగిందని దీనిని కేంద్ర ప్రభుత్వం మొంథా తుఫాను జా తీయ విపత్తుగా ప్రకరటించి రైతాం గానికి ఆర్థిక సహాయం అందించా లని సిపిఐ మండల కార్యదర్శి బోన గిరి రూపేష్ డిమాండ్ చేశారు.బుధ వారం వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి మొంథా తుఫానుతో పండించిన పంటలు పూర్తిగా నేలమట్టం అయ్యాయని అన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మొంథా తుఫానుకు ధాన్యం తడిసి పోవ దంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు.సంభం ధిత అధికారులు తక్షనమే రైతాంగానికి నష్టం వాటిల్లకుండా కొను గోలును వేగవంతం చేయాలని సిపిఐ పక్షాన డిమాండ్ చేశారు.

# జనసంద్రం.. రాముని బండ జాతర



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని శ్రీ సీతారామచంద్రుల(రాముని బండ) జాతర జనసంద్రంతో కోలాహలంగా మారింది. బుధవారం కార్తీకపౌర్ణమి పురస్కరించుకోని రెండు రోజులు కొనసాగే ఈ జాతరకు పలు ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్తీక మాసం కావడంతో ఆలయంలో దంపతులు వ్రతాలు నిర్వహించు కోగా, మహిళలు కార్తీక దీపాలు వేలిగించి తమ ఆధ్యాత్మిక భావ నను చాటుకున్నారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ ఫౌండర్ నేర్లపల్లి రవీందర్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వ హించి జాతర ఉత్సవాలకు అంకుర్పారణ చేశారు. కాగా జాతరకు వచ్చిన భక్తులు ఆలయ ప్రధాన గుండంలో పుణ్యస్నానాలు ఆచ రించి శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శించుకోని మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం ఆలయ గాలిగోపురం నిర్మాణం కోసం శంఖు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జగన్నీవాసచారి, తిగుల్ , చాట్లపల్లి మాజీ సర్పంచ్‌లు భానుప్రకాశ్, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక శోభ భక్తులతో కిక్కిరిసిన ఆలయం

**ప్రజాపక్షం/ హత్నూర :** కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం దత్తాత్రేయ స్వామి దేవాలయం భక్తులతో కిక్కిరిసి పోయాయి. కార్తీక మాసం అంటేనే శివునికి ఇష్టమైన మాసం అందుకే పౌర్ణమి రోజున ఉదయాన్నే స్త్రీలు దీపారాదన చేస్తే మంచి జరుగుతుందని ప్రజల ప్రగాఢ విశ్వాసం అందుకుపౌర్ణమి నాడు ఉదయమే ఆలయం కు వెళ్లి పూజలు చేసి దీపాలు వెలిగిస్తారు. ఈ రోజు కార్తీ మాస పౌర్ణమిని పురస్కరించుకొని హత్నూర మండలంలోని దత్తా త్రేయ స్వామి ఆలయంలో స్వామి వారికి రుద్రాభిషేకం , అష్టోత్త రాలు ,పూర్ణాహుతి, హోమం , పల్లకి సేవ నిర్వహించినట్లు సభాపతి పంతులు తెలిపారు. పౌర్ణమి సందర్భంగా ఆలయాలో భక్తులతో కిక్కిరిసి పోయాయి. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు అన్న దాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పూజారులు ,భక్తులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ప్రారంభం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ను చారిత్రక నగరం అయిన వరంగల్ లో నెలకొల్పారు.వరంగల్ స్టేషన్ రోడ్ లోని సునీల్ థియేటర్ బిల్డిం గ్స్‌లో ఏర్పాటు చేసిన ఈ ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ను గురు వారం ప్రముఖ సినీ నటీ కుమారి శ్రీలీల ప్రారంభించనున్నట్లు షాపింగ్ మాల్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కానున్నట్లు వారు తెలిపారు.

# కార్తీక మాసం సందర్భంగా శివ స్వాముల శివుని పల్లకి సేవ ఊరేగింపు



**ప్రజాపక్షం/రేగోడ్:** శ్రీగోర్జేశ్వర్ ఆలయం నుండి శివ స్వాములు శివుని పల్లకి సేవ ఊరే గింపు నిర్వహించారు అనంతరం కార్తీక మా సం సందర్భంగా శివ స్వాములు ప్రత్యేక పూ జలు నిర్వహించారు గ్రామంలో శోభయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమం లో శివ స్వాములు పూజరి మహేష్, స్వామి గురుసా మి, శివ శంకర్, ఈరన్న,సంగమేశ్వర్, మల్లి కార్జున్, రాములు, బస్వరాజ్, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలి

## సంగారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యుడు చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలని, సంగారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యుడు చింతాప్రభాకర్ అన్నారు. మన బతుకు లకు భరోసా నిచ్చిన కారు గుర్తుకు ఓటు వేయాలని, బీఆ ర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలని జుబ్లీహిల్స్ ఉప ఎన్నిక షేక్ పేట్ డివిజన్ ఇంచార్జీ సంగా రెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అన్నారు. జుబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు పురస్కరించుకొని బుదవారం షేక్ పేట్ డివి జన్ మాగంటి సునీత గోపినాథ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం డివిజన్ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల బ్రతుకులకు భరోసా నిచ్చిన పార్టీ బీఆర్ఎస్



అయితే అబద్ధపు హామీలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకో లేక ప్రజలకు మొండి చెయ్యి చూపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాబట్టి నవంబర్ 11 న జరిగే ఎన్నికల్లో మన బతుకులకు భరోసా నిచ్చిన బిఆర్ఎస్ పార్ టీకి మద్దతు తెలుపుతూ 3వ నెంబర్‌పై ఓటు వేసి మాగంటి సునీత గోపినాథ్‌ను మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# యువత ఆన్‌లైన్ లింకుల జోలికి వెళ్లొద్దు

## నిజాంపేట ఎస్సై రాజేష్

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రానికి చెందిన తాడెం మౌనిక ఇంటి దగ్గర నుండే జాబ్ అనే ఆన్లైన్ ఫేక్ లింకును ఓపెన్ చేసి 45000 రూపాయలు పోగొట్టుకున్న ఘటన నిజాంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. నిజాంపేట ఎస్సై రాజేష్ తెలిపిన కథనం ప్రకారం నిజాంపేట మండల కేంద్రానికి చెందిన తాడే మౌనిక తన సెల్‌ఫోన్లో ఇన్స్టాగ్రామ్ చూస్తూ ఉండగా ఇంటి నుండే ఉద్యోగం అనే లింకు ఆన్లైన్లో వచ్చింది. మౌనిక ఆ లింకును ఓపెన్ చేయగానే 45 వేల రూపా యలు పోగొట్టుకుందని నిజాంపేట ఎస్సై రాజేష్ తెలియ జేశారు. కావున ఎవరు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఎటువంటి లింకులు డౌన్లోడ్ చేసుకోకుండా ఉండాలని




ఆన్లైన్లో సంబంధం లేని లింకులను క్లిక్ చేయవద్దని బెట్టింగ్ యాప్ ల జోలికి వెళ్లొద్దని అలాగే ఆన్లైన్లో లోన్స్ అప్పు చేసు కోవద్దని ఆయన మండల ప్రజలకు నిజాంపేట పోలీస్ శాఖ తరపున సూచించారు.

# సాయిబాబా మందిరంలో ఘనంగా కార్తీక పౌర్ణమి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా సాయిబాబా మందిరం 116 మంది దంపతులచే సాయి సత్య వ్రతం, సత్యనారాయణ స్వామి వ్రతాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మందిర పూజారులు కిషోర్ శర్మ ,మణిశర్మ చందు లు శాస్త్రోక్తంగా ఈ క్రతువు నిర్వహిం చారు. చైర్మన్ మతుకు మల్లి హరిగోపాల్, ధర్మ కర్తలు నిమ్మల శ్రీనివాస్, రాకం సదానందం, వెయ్యిగండ్ల రమేష్ తదితరులు ఈ కార్యక్రమా లను పర్యవేక్షించారు. సాయంత్రం నక్షత్ర దర్శనానంతరం భోజన కార్యక్రమాలు నిర్వ హించారు. రాత్రి పల్లకి సేవ అనంతరం మందిరంలో జరిగిన జ్వాలాతోరణ కార్యక్ర మంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మందిర సిబ్బంది సాయి కృష్ణ, రాజు తదిత రులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాటు చేశారు.

# మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని పెద్ద మదూర్ గ్రామానికి చెందిన రుద్రోజు బ్రహ్మ చారి ఇటీవల చేయి విరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా తోటి పదవ తరగతి మిత్రులు వారిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేఖర్‌గౌడ్, పరు శరామ్, ఐలయ్య, కృష్ణ, ఉపేందర్, యాకయ్య, నర్సయ్య, పాల్గొన్నారు.

# శ్రీబగలాముఖి శక్తిపీఠం కార్తికపౌర్ణమి పూజలు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** కార్తిక పౌర్ణమి సందర్భంగా బగ లాముఖి శక్తిపీఠంలో భక్తులతో కిటకిటలాడింది. అమ్మ వారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పీతవర్ణ వస్త్రాలు, పీతవర్ణ పుష్పాలతో అం దంగా అలంకరించి అమ్మవారికి ప్రీతిపాత్రమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి అభిషేకం, శ్రీసూక్త దేవిసూక్త బగళా అష్టోత్తర శత నామార్చనలు, మంగళహారతి, మం త్రపుష్పం, కార్యక్రమాలను నిర్వహించి నానావిధ ఫలా లతో అమ్మవారికి నైవేద్యం సమర్పించడం జరిగింది. కార్తి క పౌర్ణమి కావడంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచే కా కుండా మహారాష్ట్ర మధ్యప్రదేశ్, కర్ణాటక, రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి దర్శన భాగ్యం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. శక్తిపీఠం ప్రధాన అర్చకులు కమలేశ్ పండిత్ చేతులమీదుగా తీర్థప్ర సాదాలను అందజేశారు. అనంతరం బగలాముఖి మహా మంత్ర హవనము, మంత్రపుష్పం, కార్యక్రమాలను



అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి భక్తులకు హవన బస్వ ము అందజేశారు. అమ్మవారి భక్తులకు దాతర్‌పల్లి పాఠ శాల హెచ్ఎం వడ్డేపల్లి శ్రీనివాస్‌రావు నీల దంపతుల కూ తురు వడ్డేపల్లి మానస అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.

# కొండగట్టు అంజన్న పూజలు భారం కానున్నాయ్

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో ఆర్జిత సేవల పెంపు దలరుసుములు ఈ నెల 15 నుండి అమలు లోకి తేనున్నట్లు ఈవో శ్రీకాంత రావు తెలిపారు. బుధవారం కొండగట్టు ఆలయ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలయ అభివృద్ధి పై పలు విషయాలు వెల్లడించారు. ఆంజనేయ స్వామి పేరిట రాంసాగర్ గ్రామం లో ఉన్న 8 ఎకరాలు,దిగువ కొండగట్టు ప్రాంతం లో 3 ఎకరాల విలువైన భూములను లీజు కు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు, ఆలయ పరిధిలో కొత్తగా టెంట్, కట్టెల స్థానం లో గ్యాస్ సిలిండర్ల టెండర్లు నిర్వహిస్తామని,ఆలయ వెనుక బాగం లో బోగ శాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు.

పెంచిన టికెట్ ధరలు : స్వామివారి సుప్రభాత సేవ ఇద్దరికీ మాత్రమే రూ.1,000, వడమాల భోగం రూ.1,116, యాగశాలలో మన్యసూక్త హోమం లో పాల్గొనే వారు రూ.2 వేలు చెల్లిస్తే పూజ సామాగ్రి అందజేస్తామని, శనిగ్రహ నివారణ పూజ రూ.1,000, స్వామివారికి చందన పూజ రూ.1500, అంతరాలయ దర్శనం రూ.800, ఆలయం ముందు గండదీపంలో నూనె పోయడానికి రూ.10, పదేళ్ల పాటు వ్యక్తి పేర శాశ్వత అభిషేకం రూ.10,116, 11 రోజుల పాటు స్వామివారికి హారతి సమర్పించడానికి రూ.516 చొప్పున ధరలు నిర్ణయించి టికెట్లు ముద్రించినట్లు గండదీపం వద్ద నూనె పోయడానికి మొదటిసారిగా రూ.10 చొప్పున నిర్ణయించారు. వడమాల భోగం చేసే వారికి 5 వడలు, లడ్డూ అందజేస్తారు. ఇతర ఆర్జిత సేవల టికె ట్లతో పూజలు చేసే వారికి స్వామివారి కండువా, కను ములు, 400 గ్రాముల లడ్డూ అందజేస్తామని ఈవో తెలిపారు.

మంగళ, శని, ఆది వారాల్లో ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది. ఆర్జిత సేవల టికెట్ ధరలు పెంచడం వలన సాదారణ భక్తులపై భారం పడే అవకాశం ఉన్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా సమావేశం లో ఆలయ ఆదాయాన్ని పెంచుకోవడానికి పలు ప్రతి పాదనలు చేశారు తప్ప, భక్తులకు మెరుగైన సౌక ర్యా లు కల్పించడానికి ఒక్క మాట మాట్లాడక పోవడం కొస మెరుపు.

## ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పిట్లం విద్యార్థి

**ప్రజాపక్షం/పిట్లం:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి పోటీలకు పిట్లం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సంజీవులు తెలిపారు. తమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి.గణేష్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. కామారెడ్డి జిల్లా పరిధిలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కబడ్డీ సెలక్షన్ అండర్ 17లో గణేష్ ఎంపికై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడూళ్ళ బయ్యారంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సదరు విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవిసింగ్, ఉపాధ్యాయులు అభినందించారు.

## అశోక్ కాలనీలో ఘనంగా కార్తీక దీపోత్సవం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ 57వ డివిజన్ అశోక్ కాలనీలో ప్రసన్నాంజనేయ దేవాలయంలో దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సహస్ర విష్ణు నామస్మరణ, కార్తీక దీపోత్సవం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి అశోక్ కాలనీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అశోక్ దేవాలయ అభివృద్ధి. అధ్యక్ష ,కార్యదర్శి చింతం శ్రీనివాస్, సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కాలనీ లో దేవాలయ ప్రాంతంలో కార్తీకదీపం దీపోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని.త్వరలో రామాలయం నిర్మాణం జరుగుతుందని వారు అన్నారు కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అశోక్ కాలనీ అభివృద్ధి కమిటీ ,దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాలనీవాసులు మహిళ భక్తులు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయంలో కార్తీక పౌర్ణమి వేళ అఖండ జ్యోతి ప్రజ్వలన

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన కోరిన కోర్కెలు తీర్చే స్వయంభు శ్రీచండికా సమేత సోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలోని వేద పండితుల మంత్రోచ్చారణతో అధికారుల కట్టుదిట్టమైన భద్రత మధ్య కొండపై అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఏర్పాటుచేసిన అఖండ జ్యోతి మహోత్తరమైన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, శ్రీశ్రీశ్రీ స్వామిజీ శ్రీరామానంద ప్రభూజీలు ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, పార్టీ నాయకులు, సిబ్బంది, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కమనీయం.. లక్ష్మీ నృసింహుడి కల్యాణం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** పెద్దపల్లి మండలం దేవునిపల్లి శ్రీ లక్ష్మి నృసింహస్వామి కళ్యాణం వేదపండితులు రామాచార్యులు, ఆరుట్ల శ్రీదర్ చార్యులు, కొండపాక శ్రీకాంత్ చార్యులు ఆద్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయబద్ధంగా కళ్యాణ వేడుకలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి స్వామివారి కళ్యాణం తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. స్వామివారి కల్యాణాన్ని జనం కన్నులారా వీక్షించి తనివితీరారు.అనంతరం ఆలయంలో శ్రీ లక్ష్మి నృసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు.ఈ ఏడు కనీవినీ ఎరుగని రీతిలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో జాతర ప్రాంగణం కిక్కిరిసింది. పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, సీఐలు ప్రవీణ్ కుమార్,అనిల్ కుమార్, ఎస్సైలు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి శంకరయ్య, ఆలయ కమిటీ చైర్మన్ బొడ్డుపల్లి సదయ్య, ధర్మకర్తలు శ్రీపతి సుమన్, ఆడెపు శ్రీదేవి వెంకటేష్, ముడుసు శ్రీనివాస్, ఇట్యాల సతీష్, తాళ్లపల్లి రాజమౌళి, గాజుల సురేష్, కాంగ్రెస్ నాయకులు బొక్కల సంతోష్, తలారి సాగర్, నరేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులతో పెద్ద పెల్లి నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉండాలని, పాడి పంటలు సుభిక్షంగా పండి వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్వామి వారిని వేడుకున్నారు. బుధవారం రోజున పెద్దపల్లి మండలం అందవులపల్లి లో గల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి ముక్కులు చెల్లించి, నియోజకవర్గ ప్రజలు మరియు రైతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు.అనంతరం ఆలయ కమిటీ తరపున ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ఆలయ అర్చకులు ఆయనను ఆశీర్వదించి, వారి సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా స్థానిక భక్తులు, మాజీ సర్పంచ్ చిట్యాల కిషన్,మాజీ ఎంపీటీసీ లక్ష్మ ణ్, బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు కొయ్యడ సతీష్ గౌడ్, సదయ్య, గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్వాడీ గో బ్యాక్ జెఎసి జిల్లా కన్వీనర్‌గా సతీష్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** మార్వాడీ గో బ్యాక్ జెఎసి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గా పెద్దపల్లి పట్టణానికి పోలం సతీష్ యాదవ్, జిల్లా కో కన్వీనర్ గా పెద్దపల్లి మండలం రాఘవపూర్ కు చెందిన కల్లెపల్లి రవిని నియమించినట్లు రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ తెలిపారు.ఈ మేరకు బుధవారం వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సన్నీ మాట్లాడుతూ గుజరాత్, రాజస్థాన్ నుండి వచ్చిన మార్వాడీలు స్థానికుల వ్యాపార, ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. మార్వాడీల వల్ల రాష్ట్రంలో అనేక రంగాల్లో స్థానికులు ఉపాధి కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మార్వాడీల ఆగడాలను అడ్డుకుని స్థానికంగా ఉన్న వివిధ వర్గాల వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాగా తమపై నమ్మకంతో జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ గా నియమించిన సన్నీకి సతీష్, రవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద భాస్కర్ యాదవ్, గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రామ్మూర్తి, అలువాల రాజేందర్, బొడ్డుపల్లి రమేష్, ఆరేపల్లి మనోజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు చేస్తే తక్షణ చర్యలు: సిపి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** మహిళల రక్షణకై షీ టీమ్స్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని, బాధిత మహిళలు తమకు ఏలాంటి సమస్యలు ఎదురైన నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని, ఫిర్యాదు చేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. మహిళల రక్షణ కోసమే రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో రెండు షీ టీమ్‌లు పనిచేస్తున్నాయని ఆయన బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. షీ టీమ్ సభ్యులతో పాఠశాలలు, కళాశాలల వద్ద ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు పాల్పడుతున్న యువకుల పట్ల గట్టి నిఘా ఉంచినట్లు తెలిపారు. అదేవిధంగా పోక్సో, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, వరకట్నం, నూతన మహిళా చట్టాలు, డయల్ 100, టిసేఫ్ యాప్, మహిళా భద్రత, రక్షణ చర్యలు వంటి అంశాలపై మహిళలు, యువతులు, విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఫిర్యాదులను ఆన్‌లైన్, క్యూర్ కోడ్ స్కానర్, వాట్సప్‌ల ద్వారా కూడ స్వీకరిస్తారని తెలిపారు. షీటీమ్ సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రామగుండం పోలీసు కమిషనరేట్ షీ టీం నంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నంబర్ 8712659386, మంచిర్యాల జోన్ షీ టీమ్ నంబర్ 8712659386 లకు కాల్ చేసి వాట్సప్ మెసెజ్ ద్వారా ఫిర్యాదు చేయాలని లేదా డయల్ 100కు కాల్ చేసి తక్షణ పోలీసు సాయాన్ని పొందాలని సీపీ కోరారు.

## యువతి పెండ్లికి అపన్న హస్తం



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బామ్లా నాయక్‌తండా గ్రామానికి చెందిన బదావత్ అమర్‌సింగ్ లలితల కుమార్తె సౌమ్య వివాహం భూషణ్‌తో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నవ దంపతులను గ్రామ మాజీ సర్పంచి బదావత్ రాజునాయక్ లక్ష్మి దంపతులు ఆశీర్వదించి వారికి రూ.10 వేలు సాయం అందజేశారు. గ్రామంలో ఏ పేద యువతి వివాహం జరిగిన రాజునాయక్ దంపతులు తమ వంతు ఆర్థిక సహకారాన్ని తల్లి దండ్రులకు అందజేస్తుండటం పట్ల గ్రామ ప్రజలు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గట్టయ్య, రాజు, రాజేష్, సరిత, విజయ, కళావతిలు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** అనారోగ్య సమస్యను తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు .ఈ ఘటన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని భీమ్ రాజు పల్లి గ్రామంలో జరిగింది.స్థానిక ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని భీమ్ రాజు పల్లి గ్రామానికి చెందిన సింగారపు చిన్న మల్లయ్య (81)గత నాలుగు సంవత్సరాల నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు .పలు ఆస్పత్రుల్లో చూపించిన తగ్గక పోవడంతో తనకున్న వ్యాధి నయం కాదని తెలుసుకొని చికిత్స వలన కలిగే బాధలు భరించలేక జీవితంపై విరక్తి చెంది గత నెల 17 వ తేదీన తన ఇంటిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు .గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుండి కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు .డాక్టర్ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని తెలపడంతో అక్కడి నుంచి చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మరణించాడు .మృతుడి కుమారుడు సింగారపు తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు .

## వైభవంగా లక్ష దీపోత్సవం

**ప్రజాపక్షం/మల్లాపూర్:** కార్తిక పౌర్ణమి నీ పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ కనక సోమేశ్వర కొండకింద, వాల్గొండా గ్రామం లోని గోదావరి నది తీరాన ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువ జాము నుండి శ్రీ కనక సోమేశ్వర ఆలయం, వాల్గొండా లోని రామలింగేశ్వర ఆలయం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయాయి. పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు స్వామివార్లను దర్శించుకుని దీపాలు వెలిగించి మొక్కులను చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.